RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 166 ISSUE NO : 166 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం,డిసెంబర్,23,2025 Tuesday,December,23,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## భారత్– న్యూజిలాండ్‌ల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ : భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్– న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు.




## కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు

**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుం డానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## గ్రేటర్ పై రేవంత్ గురి..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు గేర్ మారుస్తున్నారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వరకు కాస్త స్లోగా..నెమ్మదిగా వెళ్లినట్లు కనిపించిన ముఖ్యమంత్రి..ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నారు. వెంటనే పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి మూడు విడతల్లో పల్లెపోరును కంప్లీట్ చేశారు. మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచుకుని ఇంకా ఫుల్ జోష్‌లోకి వచ్చారు. ఈ క్రమంలో రాజకీయంగా వేగంగా పావులు కదుపుతున్నారు. పొలిటికల్ ఈక్వేషన్స్‌ను తనకు అనుకూలంగా మార్చుకుంటూ..
ఒక్కో స్టెప్ ముందుకేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల గెలుపుతో..గ్రేటర్ ఎన్నికలపై దృష్టిపెట్టారట సీఎం. తెలంగాణకు ఆర్థికంగానే కాదు.. రాజకీయంగా కూడా.. హైదరాబాద్ గుండె లాంటిది. అయితే హైదరాబాద్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కఅసెంబ్లీని కూడా గెలువలేక పోయింది కాంగ్రెస్. అధికారంలోకి వచ్చిన తర్వాత..ఎమ్మెల్యేల మరణంతో వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించి..గ్రేటర్‌లో రెండు సీట్లను తమ ఖాతాలో వేసుకోగలిగింది హస్తం పార్టీ. అటు పంచాయతీ పోల్స్, ఇటు రెండు బైఎలక్షన్లలో గెలుపు..ఇదే ఊపుతో గ్రేటర్‌లో పాగా వేసేలా పావులు కదుపుతోంది కాంగ్రెస్ పార్టీ.



## సెంటిమెంట్ రాజకీయాలనే నమ్ముకున్న కేసీఆర్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** చాలాకాలం తర్వాత గులాబీ దళపతి కేసీఆర్ తెలంగాణ భవన్ కు వచ్చారు.. కొంత కాలంగా వరుస ఓటములు ఎదుర్కొంటూ.. అంతర్గతంగా కూడా ఇబ్బంది పడుతున్న పార్టీకి జవసత్వం కల్పించాలని కెసిఆర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రం నుంచి నేరుగా శనివారం రాత్రి నంది నగర్ వచ్చారు.. ఆ తర్వాత ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఇతర నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏ అంశాలపై సమావేశం నిర్వహిస్తామో గులాబీ పార్టీ ముందుగానే మీడియాకు లీకులు ఇచ్చింది. దానికి తగ్గట్టుగానే ఆ పార్టీ అనుకూల మీడియా డబ్బాలు కొట్టింది. సమావేశంలో కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ మాటలను మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణ రాష్ట్రం పాలిట శాపం అని కెసిఆర్ వ్యాఖ్యానించారు.



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,తెలంగాణ దిశ :** సతీశ్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54 గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్.



## జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

### ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
### పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన



## పంజా విసురుతున్న చలి

### డేంజర్ లో హైదరాబాద్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు గజగజా వణికిపోతున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీల సెల్సియస్ నమోదైంది. దాదాపు 15 జిల్లాల్లో 10డిగ్రీల సెల్సియస్ లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని అనేక మండలాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. అయితే, తెలంగాణలోని మమంగళ, బుధవారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు వణికిపోతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు రావొద్దని, ఒకవేళ వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.




## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో.. నలుగురు దుర్మరణం

### మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి

**మంచిర్యాల,తెలంగాణ దిశ :** రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమా దాలు జరిగి అనేక మంది మరణిస్తు న్నారు.

# ట్రంప్ చెలగాటం..భారత్‌కు ఇరకాటం




వాషింగ్టన్, :అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్–అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా

## అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు

సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు–, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# ఈఎంఐ కట్టలేదా? ఇక మీ ఫోన్ లాక్..

## కొత్త నిబంధనలకు ఆర్బీఐ కసరత్తు!



- లోన్ కట్టకపోతే ఫోన్లు లాక్ చేసేందుకు ఆర్బీఐ సన్నాహాలు
- చిన్న రుణాల రికవరీ కోసం కొత్త మార్గదర్శకాలు
- గతంలో నిలిపేసిన విధానానికి మళ్లీ పచ్చజెండా
- వినియోగదారుడి అనుమతి తప్పనిసరి, డేటాకు రక్షణ
- బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం

ఈఎంఐపై మొబైల్ ఫోన్ కొనుగోలు చేసిన వారు బకాయిలు చెల్లించడంలో విఫలమైతే, వారి ఫోన్లను దూరం నుంచే లాక్ చేసేందుకు రుణ సంస్థలకు అనుమతి ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. మొండి బకాయిలను తగ్గించే లక్ష్యంతో ఈ మేరకు కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దేశంలో చిన్న మొత్తాల రుణాల ఎగవేతలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు ఆర్బీఐ ఈ చర్యలు చేపడుతోంది. గతంలో కొన్ని ఫైనాన్స్ కంపెనీలు అనుసరించిన ఈ విధానాన్ని ఆర్బీఐ గతేడాది నిలిపివేసింది. అయితే, ఇప్పుడు రుణ సంస్థలతో సంప్రదింపులు జరిపి, పటిష్ఠమైన నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను తన 'ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్'లో చేర్చనుంది. రాబోయే కొద్ది నెలల్లోనే ఈ కొత్త నిబంధనలు వెలువడే అవకాశం ఉంది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, రుణం ఇచ్చే సమయంలోనే ఫోన్‌ను లాక్ చేసే అవకాశంపై వినియోగదారుడి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అలాగే, ఫోన్‌ను లాక్ చేసినప్పటికీ, అందులోని వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేసే అధికారం రుణ సంస్థలకు ఉండదు. "వినియోగదారుల డేటాకు రక్షణ కల్పిస్తూనే, రుణాల రికవరీకి వీలు కల్పించడమే తమ ఉద్దేశం" అని ఒక అధికారి తెలిపారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే బజాజ్ ఫైనాన్స్, డీఎంఐ ఫైనాన్స్, చోళమండలం ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా రూ. లక్షలోపు రుణాల్లో ఎగవేతలు ఎక్కువగా ఉన్నాయని, ఈ విధానం ద్వారా రికవరీలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. 2024 నాటి ఒక అధ్యయనం ప్రకారం, దేశంలో అమ్ముడయ్యే ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మూడింట ఒక వంతు చిన్న రుణాల ద్వారానే జరుగుతున్నాయి. అయితే, ఈ విధానంపై వినియోగదారుల హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల లక్షలాది మంది వినియోగదారులను రుణ సంస్థలు ఇబ్బందులకు గురిచేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి. "ఈ విధానం అత్యవసరమైన టెక్నాలజీని ఒక ఆయుధంగా మారుస్తుంది. రుణం తిరిగి చెల్లించే వరకు ప్రజల జీవనోపాధి, విద్య, ఆర్థిక సేవలకు దూరం చేస్తుంది" అని క్యాష్‌లెస్ కన్స్యూమర్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ ఎల్. ఆరోపించారు.

# అరెస్ట్ అయితే ఔట్...!

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు రభస చేశాయి. నేరారోపణ లు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉండేవారు.. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగరాదంటూ ప్రభుత్వం కొత్త బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చింది. పోలీసు కస్టడీలోకి వెళ్లిన 30రోజుల్లో రాజీనామా చేయాలి.. లేకపోతే పదవి దానంతట అదే పోతుందన్నది కొత్త బిల్లు ముఖ్యాంశముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. తీవ్రమైన అవినీతి, ఇతర నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు.. 30 రోజుల కంటే ఎక్కువగా పోలీసు కస్టడీలో ఉంటే ఆ మరుసటి రోజు నుంచి వారి పదవి ఉండదు. ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే నేరారోణలు కలిగిన వారందరికీ ఈ నిబంధన వర్తింప చేయాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. దీనిపైనే ఇండియా అలయెన్స్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.నేరం నిరూపణ అయ్యే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతివ్యక్తి అనుమానితుడు మాత్రమే.. నేరారోణపులు ఎదుర్కొంటున్న వ్యక్తికి నిస్పాక్షికమైన విచారణ కోరుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 21లో ఇది ఓ భాగం. కానీ ఈ కొత్త బిల్లు నేరు నిరూపణ, శిక్ష లేకండానే... కేవలం ఆరోపణల మీద అరెస్ట్ అయినా సరే... పదవి వదులు కోవాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. ఆర్టికల్ 21 ప్రతివ్యక్తికీ జీవించే హక్కును, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కల్పించింది. నేరారోపణలు ఉంటే ఫెయిర్ ట్రయల్ పొందే హక్కు కల్పించింది. అలాగే ఆర్టికల్ 14 చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులే అని చెబుతోంది. ఇప్పుడు తీసుకొచ్చే రాజ్యాంగ సవరణతో ఈ ప్రాథ మిక హక్కులకే భంగం కలుగుతుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వెసులుబాటు.. అనేక సమస్యలకు కారణం అవుతోందని కేంద్రం చెబుతోంది.ఓ ముఖ్యమంత్రి జైలుకు వెళితే.. పరిపాలన అంతా కుంటుపడుతుంది. సీఎం జైలులో ఉంటే కేబినెట్ సమావేశాలు జరగవు. ఫైళ్లు ముందుకెళ్లవు. శాసన వ్యవహారాల్లో పాల్గొనలేరు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత వహిస్తుందని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఇలా నిర్బంధంలో ఉన్న వారు చేసే పనులు రాజ్యాంగ పరంగా నైతికమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.తీవ్రమైన నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు అత్యున్నత పదవుల్లో కొనసాగితే.. అవన్నీ సాధారణం అనే భావన పెరిగిపోతుంది. ఇంతటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వ్యవస్థలను నడిపిస్తుంటే ప్రజల్లో ఆ సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతింటుంది.ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు చట్టరూపంలోకి వస్తే..నెల రోజులకు మించి కళంకితులు పదవుల్లో ఉండే అవకాశం లేదు. దీనిని రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులతో పాటు.. ప్రధానిని కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చామని కేంద్రం చెబుతోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రధాని నియామకం, మంత్రిమండలి గురించి చెబుతుంది. మంత్రిమండలిలో అనర్హతపై చర్చించే ఆర్టికల్ 75, క్లాజ్ 5కు ఇప్పుడు సవరణ ప్రతిపాదించారు. దీని ప్రకారం క్లాజ్ 5ఎ చేరుస్తారు. ప్రతిపాదిత బిల్లులో కేంద్రమంత్రి వర్గంలోని సభ్యుడు నేరారోపణల కారణంగా ఐదు సంవత్సరాలకు పైబడి శిక్ష పడే నేరంలో నెలరోజుల పాటు కస్టడీలో ఉంటే... ప్రధాని సిఫారసుతో అతన్ని 31 వరోజు రాష్ట్రపతి తొలగించాలి.ఇదే పరిణామాలతో ప్రధానమంత్రి ఐదేళ్ల పైబడి శిక్ష పడే నేరారోణపణలు ఎదుర్కొంటూ.. 30 రోజులకు పైబడి కస్టడీలో ఉన్నట్లైతే.. ఆయన స్వయంగా రాజీనామా చేయాలి. ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4ఎ జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.ఇదే పద్ధతిలో ఆర్టికల్ 239ఎఎలో 5వ క్లాజ్ ను సవరించి ఢిల్లీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులకు ఇదే వర్తింపచేస్తారుచూడటానికి నైతిక స్ఫూర్తితో .. పాలనా వ్యవస్థలను సంస్కరించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణగా ఇది కనబడుతున్నా.. దీనిపై పెద్ద రాజకీయం ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. అం దుకే వాళ్లు ఆ స్థాయిలో దీనిని వ్యతిరేకించారు. ప్రతిపక్షాల గొడవకు పార్లమెంట్‌లోకి మార్షల్స్ రావలసి వచ్చింది. బిల్లును చించి... హోంమంత్రిపైకి కూడా విసిరారు.

# ఎన్ టీజీ ఆదేశాలను పాటించని డంపింగ్ యార్డు యాజమాన్యం

## - 24న జేఏసీ బృందంతో డంపింగ్ యార్డును సందర్శించనున్న ఎంపీ ఈటెల



**జవహర్ నగర్, డిసెంబర్ 22, (తెలంగాణ దిశ):** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ టీజీ) ఆదేశాలకు వ్యతిరేకంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న చెత్త యాజమాన్య ప్రక్రియను జేఏసీ నేతలు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు సోమవారం వివరించారు. ఇప్పటి వరకు ఎన్ టిజి ఇచ్చిన ఉత్తర్వుల ప్రతులను వారు ఈటెలకు అందించారు. క్షేత్ర స్థాయిలో వాటి ఉల్లంఘన ఎలా జరుగుతుందో ఆయనకు వివరించారు.

అదేవిధంగా డంపింగ్ యార్డ్ ప్రభావిత ప్రాంతాలకు ఉచిత తాగునీరు, వైద్య సేవలు, దుర్వాసన వెదజల్లకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దీంతో ఈనెల 24వ తేదీన జేఏసీ నేతలతో కలిసి డంపింగ్ సందర్శించనున్నట్లు ఈటల తెలిపారు. ఎన్ టీజీ ఆదేశాల ధిక్కరణ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పర్యావరణ మంత్రి, కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఎన్ టీజీ న్యాయమూర్తుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు అవసరమైతే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతే కాకుండా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దామని జేఏసీతో అన్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డాక్టర్ బి. శంకర్ నారాయణన్, కేతిపల్లి పద్మాచారి, ఏనుగు సంజీవ రెడ్డి, మారం సమ్మిరెడ్డి, రంగుల శంకర్‌తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 24వ తేదీన డంపింగ్ యార్డు సందర్శన కార్యక్రమానికి బాధితులు అందరు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

# జీఓ 252 ను వెంటనే సవరించాలి

## - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



**హైదరాబాద్, డిసెంబర్ 22, (తెలంగాణ దిశ)** :తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్–2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 తప్పుల తడకగా, జర్నలిస్టులకు అన్యాయం జరిగేటట్లు ఉందని, ఈ జీవోను పూర్తిగా మరోసారి సమీక్షించి సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు చేసి మెజారిటీ జర్నలిస్టులకు కీడు చేసేదిగా ఉందని, పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి సోమవారం ప్రభుత్వం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239 కంటే ఈ జీవో అధ్వాన్నంగా ఉందని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని ఈ జీవోను రద్దు చేయాలని, లేదంటే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ జీఓ ను వెంటనే సవరించాలని, లేదంటే రాష్ట్ర వ్యాపితంగా జర్నలిస్టుల ఆందోళన చేపడతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే మ్యాథ్స్ పోటీలు






**నాగారం, డిసెంబర్ 22, (తెలంగాణ దిశ)** :నాగారం సెరినిటీ పాఠశాలలో మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెరినిటి మోడల్ హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ..... మ్యాథ్స్ చాంపియన్ లాంటి పోటీలు విద్యార్థులలో అంతర్గతంగా నిమిడికృతమై ఉన్నటువంటి జ్ఞానాన్ని వెలికితీసి వారిలో నూతన ఉత్తేజం కలుగ జేస్తాయని, నాగారం సెరినిటి మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన గణిత ఉపాధ్యాయుడు ఉపేంద్ర రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. సహకరించిన ఇన్నయ్య, ప్రణీత్ లను కూడా సత్కరించారు. అనంతరం మ్యాథ్స్ విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఐపిల్ క్రికెట్ మాదిరిగా విద్యార్థులను 10జట్లుగా (మ్యాథ్స్ స్నైపర్స్, మ్యాథ్స్ పైరేట్స్, మ్యాథ్స్ వారియర్స్, మ్యాథ్స్ డిఫెండర్స్, మ్యాథ్స్ మేట్స్, మ్యాథ్స్ టైటాన్స్, యూనిక్ మ్యాథర్స్, మ్యాథ్స్ చాలెంజర్స్, మ్యాథ్స్ సూపర్ కింగ్స్, మ్యాథ్స్ మెజీషియన్స్) విభజించి,12/7/25 నుండి రోజుకు మూడు పోటీలుగా డిసెంబర్ 20 వతేది వరకు జరిగాయని తెలియజేశారు. ఈ మ్యాథ్స్ పోటీలు అన్ని ఉత్సాహంగా, హొరాహొరీగా జరిగాయన్నారు. ఫైనల్ మ్యాచ్లో మ్యాథ్స్ డిఫెండర్స్ పై యూనిక్ మ్యాథర్స్ జట్టు అత్యు న్నత ప్రతిభను కనబర్చి విజేతగా నిలిచి 2025–26 మ్యాథ్స్ చాంపియన్ షిప్ ని అందుకున్నారు. అలాగే ఈ సంవత్సరం ఇంగ్లీష్ చాంపియన్ షిప్ పోటీలు 4/8/25 నుండి 10/12/25 వరకు విద్యార్థులను 8 జట్లుగా విభజించి (ఇంగ్లీష్ ఇనిస్టిగేటర్, ఇంగ్లీష్ గ్లాడియేటర్స్, ఇంగ్లీష్ ఆర్చర్స్, ఇంగ్లీష్ కమాండర్స్, ఇంగ్లీష్ స్పార్టెన్స్, ఇంగ్లీష్ వారియర్స్, ఇంగ్లీష్ నైట్స్, ఇంగ్లీష్ లాన్సర్స్) రోజు వారి పోటీలు జరిగాయి. చివరగా జరిగిన ఫైనల్ పోటీ లో ఇంగ్లీష్ గ్లాడియేటర్స్ పై ఇంగ్లీష్ ఇన్స్టిగేటర్స్ విజయం సాధించి ట్రోఫీ ని కైవసం చేసుకున్నారు. బహుమతి ప్రధాన ఉత్సవంలో విశేష నైపుణ్యం చూపించిన విద్యార్థులను పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత మనసారా అభినందనలు తెలిపారు.



# సంపాదకీయం

## స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది. వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న. విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం.దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం.లిథియం, కోబాల్ట్, మెగ్నీషియం, నికెల్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అయితే, ఈ కీలకమైన ఖనిజ నిల్వలు భారత్‌లో పరిమితంగానే ఉన్నాయి. లేదంటే నిల్వలు ఉన్నప్పటికీ.. మైనింగ్ సాధ్యమయ్యే పరిస్థితి లేదు.ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు, జర్నలిస్ట్ నరేంద్ర తనేజా మాట్లాడుతూ, "భారతీయ పరిశ్రమలు ముడి చమురు, పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోకెమికల్స్‌పై ఆధారపడని రంగం దాదాపుగా అరుదు. కానీ, ఈ అవసరాలన్నింటికీ భారత్ దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్‌లో ముడిచమురు నిల్వలు లేవని కాదు, కానీ అవి ఉన్నచోట్ల వాటిని వెలికితీయడంలోనూ సవాళ్లున్నాయి" అని అన్నారు.భారత్ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తిని ప్రోత్సహించినప్పటికీ, రక్షణ పరమైన అవసరాల కోసం ఇప్పటికీ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడి ఉంది.యుద్ధ విమానాల నుంచి జలాంతర్గాముల వరకు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కూడా భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది.2023 గణాంకాల ప్రకారం, భారత్ తన రక్షణ బడ్జెట్‌లో 36 శాతం దిగుమతులపైనే ఖర్చు చేసింది.జెట్ ఇంజిన్లు, రాడార్ల వంటి హైటెక్ పరికరాలను భారత్ ఇప్పటికీ దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది.ఇంకా, అధునాతన ఆయుధాల కోసం కూడా విదేశాలపై ఆధారపడుతోంది భారత్ దేశీయంగానూ రక్షణ రంగ ఉత్పత్తిని పెంచింది.



# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

### నాటి పాలకుల దృష్టి లోపం

### సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

న్యూఢిల్లీ, : బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్తచిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణిం చారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారిపోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

# రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**జయశంకర్,తెలంగాణ దిశ :** రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మెస్త్రీ ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్ధిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్ధిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు ఎంవిద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు.



## గ్రామీణ 'ఉపాధి'పై మోడీ సర్కార్ నిర్లక్ష్యం

**- నిధులు ఇవ్వకుండా మీనమేషాలు**

**- జాప్యంపై స్టాండింగ్ కమిటీ ఆగ్రహం**

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలబిస్తున్న నిర్లక్ష్య ధోరణి మరోమారు తేటతెల్లమైంది. బడ్జెట్‌లో కేటాయించిన అరకొర నిధులను కూడా సకాలంలో మంజూరు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో ఉపాధి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, సామగ్రి బిల్లులకు తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కార్మికులకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు వెంటనే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సూచించింది. సామగ్రి కొనుగోలుకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు మంత్రిత్వ శాఖ సమాధానం దాటవేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతటి ముఖ్యమైన విషయాన్ని విస్మరించడమేమిటని నిలదీసింది. ఈ మేరకు కాంగ్రెస్ సభ్యులు సప్తగిరి ఉలాకా నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సోమవారం పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటరీ కేటాయింపులపై కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం%ా%కార్మికులకు రూ.12,219.18 కోట్ల వేతనాలు పెండింగులో ఉన్నాయి. సామగ్రి కొనుగోలుకు సంబంధించి రూ.11,227.09 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో బకాయిలు 27.26 శాతంగా ఉన్నాయి. అంటే కేటాయించిన నిధులలో నాలుగో వంతు నిధులను గత సంవత్సరపు బకాయిల చెల్లింపులకే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు వాస్తవ బడ్జెట్ రూ.62,553.73 కోట్లు. బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా డిమాండ్‌కు అనుగుణంగా పథకాన్ని అమలు చేయడం కష్టమవుతుందని కమిటీ తెలిపింది. వేతనాలు, సామగ్రి కింద కేంద్ర ప్రభుత్వ వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని పటిష్టవంతం చేసుకోవాలని, బకాయిల చెల్లింపులో ఇకపై ఎలాంటి జాప్యం జరగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కమిటీ తన నివేదికలో సూచించింది.

## ఎక్సైజ్ సీఐ,ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు..

**జమ్మికుంట,తెలంగాణ దిశ :**స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జమ్మికుంట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ, మాధవి లత, ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఎక్సైజ్ సీఐ,మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత బానిస అవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందని అంతేకాకుండా కన్న తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నిర్వీర్యం చేసిన వాళ్ళు అవుతారని డ్రగ్స్ అమ్మేటువంటి లేదా డ్రగ్స్ తీసుకునేటువంటి విద్యార్థిని విద్యార్థులు కావచ్చు ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఉంటే ఎక్సైజ్ సీఐ, కు సమాచారం ఇవ్వవలసి ందిగా పిల్లల్ని ఉద్దేశించి సీఐ మాధవి లత, తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.పెద్దన్న, మరియు ఎండి ఫయాజుద్దీన్, శైలజ, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్,సాగర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...





# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్..




**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడా డు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈయాప్స్ ద్వారాదగ్గర అయ్యి ముగ్గు లోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు.మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫోటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

# భారతీయుల పిల్లలకు 'గ్రీన్ కార్డ్' బెంగ




న్యూఢిల్లీ: అమెరికా ఇమిగ్రేషన్ నిబంధనలు మారనున్న కారణంగా వేలాది మంది పిల్లలు ముఖ్యంగా భారత్‌కు చెందినవారు స్వదేశాలకు తరలిపోవలసిన ముప్పును ఎదుర్కోనున్నారు. తమ తల్లిదండ్రుల గ్రీన్‌కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, హెచ్-1బీ వీసాదారుల పిల్లలు 21 సంవత్సరాలు దాటిన మరుక్షణం తమకు ఇప్పటివరకు ఉన్న రక్షిత ఇమిగ్రేషన్ హోదాను కోల్పోయే అవకాశం ఉంది. చైల్డ్ స్టేటస్ ప్రొటెక్షన్ యాక్ట్(సీఎస్‌పీఏ) కింద పిల్లల వయసును లెక్కించే నిబంధనలకు సంబంధించి అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) తాజా సమాచారాన్ని ప్రకటించింది. గ్రీన్ కార్డులు కోరుతూ 2025 ఆగస్టు 15 తర్వాత దాఖలయ్యే దరఖాస్తులకు కొత్త నిబంధనలు వర్తించనున్నాయి. తాజా నిబంధనల కింద సీఎస్‌పీఏ వయసును లెక్కించడానికి వీసా లభ్యత నిర్ధారణ కోసం వీసా బులెటిన్‌లోని ఫైనల్ యాక్షన్ డేట్స్ చార్ట్‌ని యూఎస్‌సీఐఎస్, విదేశాంగ శాఖ కలిసి ఉపయోగించుకుంటాయి. గ్రీన్‌కార్డుల కోసం, ఇమిగ్రంట్ వీసా కోసం సమర్పించే దరఖాస్తుల కోసం సీఎస్‌పీఏ వయసును లెక్కించడం జరుగుతుంది. 2023 ఫిబ్రవరిలో బైడెన్ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానం ప్రకారం గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే అర్హతను సాధించుకున్న హెచ్-1బీ వీసాదారులకు చెందిన కొందరు పిల్లలకు తమ తల్లిదండ్రులతో పాటే అమెరికాలో నివసించే రక్షణ లభిస్తుంది. గ్రీన్‌కార్డు కోసం తల్లిదండ్రులు వెయిటింగ్‌లో ఉండగా పిల్లల వయసు 21 దాటినప్పటికీ తాము అమెరికాలో నివసించే అర్హతను వారు కోల్పోరు. 21 ఏళ్ల లోపు అవివాహిత వ్యక్తులను పిల్లలుగా ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ నిర్వచిస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రీన్‌కార్డు కోసం వేచిచూస్తున్న హెచ్-1బీ వీసాదారుల పిల్లలు 21 ఏళ్లు దాటిన తర్వాత అమెరికాలో నివసించే చట్టపర అర్హత కోల్పోతారు.

# గిరిజనులకు అంబేద్కర్ వర్శిటీ ఉచిత విద్య...




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది.డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది.యూనివర్సిటీ నినాదంకు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు.ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుముచెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక వల్ల చదువుకు దూరంగా ఉన్న ఆదివాసీ యువత తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇటీవల చదువుతో పాటే.. నెల నెలా స్టైఫండ్ పొందేందుకు ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే.ఈ ప్రణాళికలో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ హెల్ప్ డెస్క్ లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 40-23680333 / 040-23680555.. కాల్ సెంటర్ : 1800 5990 101 లేదా వెబ్ సైట్..ను సంప్రదించవచ్చు.

# అడవి తల్లిబాటకు శ్రీకారం

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**ఆ ప్రాంతాల ప్రజలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న సౌకర్యం చివరికి వారి గడపకు రానున్న సమయం ఆసన్నమైంది. కొండలు, అడవులు, లోయల మధ్య ఉంటూ రోడ్డు అనే మాట విని కూడా చూడని గిరిజన ఆవాసాల జీవితం ఇక పూర్తిగా మారబోతోం ది. ఒక నిర్ణయం, ఒక ప్రణాళిక ఇప్పుడు వారిని అభివృద్ధి దిశగా నడిపించబోతుంది. ఈ ప్రణాళిక పూర్తయ్యే సరికి, ఆ ప్రాంతాల ప్రజలకు ఇది నిజమైన పండుగవలె మారనుంది. ఇంతకు ఆ నిర్ణయం తీసుకున్నది ఎవరో కాదు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్. 'అడవి తల్లి బాట' రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో 'అడవి తల్లి బాట' పేరుతో చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం అందనుంది. రూ.1005 కోట్లతో భారీ ప్రాజెక్ట్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పీఎం జన్ మన్ పథకం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి మొత్తం రూ. 1005 కోట్లతో చేపట్టబడింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రహదారి సౌకర్యం లేని ఆవాసాలను కూడా అనుసంధానించేలా రెండు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నా యి. సవాళ్లు, అవరోధాలు.. కానీ అడుగులు ఆగవు అధికారులు సమావేశంలో పనుల ప్రస్తుత స్థితి వివరించారు. కొండలపై ఉన్న ఆవాసాలను కలిపే రోడ్లు వేసేందుకు బండరాళ్లను బద్ధలుకొడుతూ ముందుకు సాగడం వల్ల ఎక్కువ సమయం పట్టుతోందని, అలాగే నిటారుగా ఉన్న ప్రాంతాలు కావడంతో సాంకేతిక జాగ్రత్తలు తప్పనిసరని చెప్పారు. ప్రస్తుతం వర్షాల ప్రభావంతో పనుల వేగం కొంత తగ్గిందని, అయితే ప్రయత్నాలు ఆగలేదని తెలిపారు. అటవీ అనుమతుల సమస్య ? పరిష్కారం దిశగా మొత్తం 128 రహదారి మార్గాలు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండటంతో అటవీ అనుమతులు అవసరమయ్యాయి. వీటిలో 98 మార్గాలకు ఇప్పటికే అనుమతులు వచ్చాయని అధికారులు చెప్పారు. ఇప్పటివరకు 186 పనులు ప్రారంభమయ్యాయని, మరో 20 పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెక్నికల్ ఎవాల్యుయేషన్ ప్రక్రియ జరుగుతోందని వివరించారు. పవన్ కళ్యాణ్ ఏమన్నారంటే? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డోలీరహిత గిరిజన ఆవాసాల లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు కేటాయించి సహకరించారని పవన్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను కూడా వినియోగిస్తున్నాం. ఇన్ని వనరులు ఉన్నందున 'అడవి తల్లి బాట' పనుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి. నిరంతర పర్యవేక్షణతోనే పనులు వేగంగా పూర్తవుతాయి. సవాళ్లు ఎదురైనా ప్రణాళికాబద్ధంగా అధిగమించాలి. అవసరమైతే అటవీ శాఖతో సమీక్ష జరిపి అనుమతులను త్వరగా పొందాలని పేర్కొన్నారు. స్థానికుల భాగస్వామ్యం అవసరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఈ పనుల ప్రాధాన్యతను స్థానికులకు తెలియజేయాలని, తద్వారా వారు కూడా సహకరించేందుకు ముందుకు వస్తారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రహదారి సౌకర్యం లేని ఆవాసాలు తొలిసారి రోడ్డు పొందుతున్నాయి. ఇది కేవలం రోడ్డు కాదు, అభివృద్ధి దారిలో ఒక మలుపు. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి వారిలో నమ్మకం, ఉత్సాహం కలిగించాలని ఆయన స్పష్టం చేశారు. డోలీరహిత ఆవాసాల లక్ష్యం ఈ ప్రాజెక్ట్ పూర్తయితే గిరిజన ప్రాంతాల వాణిజ్యం, విద్య, వైద్య సౌకర్యాలు అన్ని వేగవంతం అవుతాయి. అటు పర్యాటకానికి, ఇటు స్థానికుల ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. రవాణా సౌకర్యం లేని కారణంగా ఇప్పటి వరకు పక్కనున్న పట్టణాలకు చేరుకోవడమే కష్టంగా ఉన్న పరిస్థితి, రోడ్లు అందుబాటులోకి రాగానే పూర్తిగామారిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక నాణ్యత, ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని సంకల్పించింది. 'అడవి తల్లి బాట' విజయవంతమైతే, ఇది ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారే అవకాశం ఉంది. అభివృద్ధి కాంతి ఇప్పటివరకు తాకని గిరిజన ప్రాంతాల గడప దాటబోతోంది.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

న్యూఢిల్లీ, : ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు.

# టాటా చేతికి అరకు కాఫీ




**విజయనగరం,తెలంగాణ దిశ :**అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేలా ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే కాకుండా.. మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా ప్రతిష్టాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది ఏపీ ప్రభుత్వం. ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో జరిగిన కార్యక్రమానికి చంద్రబాబు హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించి ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా గిరిజనుల జీవనోపాధి, అటవీ ఉత్పత్తుల అమ్మకం, పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడం వంటి 21 అంశాల్లో ఈ ఒప్పందాలు జరిగాయి. ప్రధానంగా అరకు కాఫీ బ్రాండ్ అంతర్జాతీయంగా విస్తరించేందుకు, మార్కెటింగ్ కోసం దిగ్గజ సంస్థ టాటా కంపెనీ జిసిసి తో ఒప్పందం చేసుకుంది.అరకు కాఫీ ఇప్పటికే అంతర్జాతీయ గుర్తింపు సాధించింది. ఐక్యరాజ్యసమితి నుంచి సైతం ప్రశంసలు అందుకుంది. చింతపల్లి ప్రాంతంలో రెడ్ చెర్రీ రిఫైనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడానికి సబ్ కో సంస్థ ముందుకొచ్చింది. విశాఖ మన్యంలో కాఫీ తోటల విస్తరణకు సంబంధించి ఐటీసీ పాడేరు ఐటీడీఏతో ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళల ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాల్లో విక్రయం కోసం ఫ్రాంటీయర్ మార్కెటింగ్ , ఈజీ మార్ట్ లు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. అయితే ఈ ఒప్పందాలన్నీ అరకు కాపీ చుట్టూ జరగడం విశేషం. ఇప్పటికే జాతీయ స్థాయిలో సైతం అరకు కాఫీకి గుర్తింపు లభించింది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా కాఫీ చర్చనీయాంశం అయింది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో కాఫీ సాగు విస్తారంగా సాగుతోంది. ముఖ్యంగా పాడేరు ఏజెన్సీలో 11మండలాల్లోని 2.58 లక్షల ఎకరా ల్లో సాగు చేస్తున్నారు. దీనిపై ప్రత్యక్షంగా 2.46 లక్షల మంది ఆధా రపడి జీవిస్తున్నారు. ఇప్పటికే అరకు కాఫీకి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఏకంగా పార్లమెంటులోనూ అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు తాజాగా అంతర్జాతీయ స్థాయిలో అరకు కాఫీ దూసుకెళ్లేలా ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు జరగడం విశేషం. సదరు సంస్థలు అనుకున్న స్థాయిలో అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగితే.. అరకు కాఫీ అంతర్జాతీయంగా దూసుకెళ్లడం ఖాయం.

## పాఠశాల ఇలా.. పాఠాలు బోధించేది ఎలా..!



కృష్ణ: పాఠశాల నుంచే ఉత్తమ పౌరులు.. సమాజాన్ని బాగు చేసే ఉత్తమ విద్యార్థులు తయారవుతారు. పాఠశాలల్లో మౌలిక వసతులు ఎంత మెరుగ్గా ఉంటే విద్యార్థులను అంత ఉన్నతంగా తీర్చదిద్దగలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

కానీ కృష్ణ మండలం గురజాల ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉంది. ఇక్కడ సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల శిథిలావస్థకు చేరడంతో చినుకు పడితే చాలు పాఠశాల చిత్తడిగా మారుతుంది. పాఠశాల బిల్డింగ్ పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో పాఠశాల నిర్వహణ ఉందని హెచ్ఎం గంగాధర్ దిశతో చెప్పారు. ప్రాణభయంతో పాఠశాల నిర్వహణ కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# చంద్రబాబు బొమ్మ.. ఐడెంటెటేనా..?



విజయవాడ, : నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు 95 సీఎం అంటూ దూసుకుపోతున్నారు. గత మూడు పర్యాయాలకు భిన్నంగా వ్యవహరిస్తూ, వినూత్న రాజకీయాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం, పెట్టుబడులను ఆకర్షించి కొత్త ఉద్యోగాలు సృష్టించడం అన్న లక్ష్యాలతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. గడిచిన 14 నెలలుగా పాలనలో సంస్కరణలు తీసుకువచ్చిన చంద్రబాబు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టానని అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలకు డబ్బు కేటాయించి వైసీపీ విమర్శలు తిప్పికొడుతున్నారు. తన పనితీరుతో అందరితో శభాష్ అనిపించుకోవాలని తాపత్రయపడుతున్న సీఎం.. సొంత కేడర్ నుంచి ఎదురవుతున్న విమర్శల నుంచి తప్పించుకోలేకపోతున్నారని అంటున్నారు. ఏడాది క్రితం 4.వ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబుపై విపక్షం కన్నా ఎక్కువగా స్వపక్షమే విమర్శలు గుప్పిస్తోంది. 95 సీఎం అంటూ వేగంగా అడుగులు వేస్తున్న చంద్రబాబు.. కార్యకర్తలను సంతృప్తి పరిచే నిర్ణయాలు తీసుకోవడంలో ఎడతెగని జాప్యం చేస్తున్నారని విమర్శలు ఎదుర్కొంటున్నారు. దీనికి టీడీపీ సోషల్ మీడియా వేదికలనే ఉదాహరణగా చెబుతున్నారు. రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో చంద్రబాబు నాన్చుడు ధోరణిపై సోషల్ మీడియా సైనికులు అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచి మండిపడుతున్నారు. అయితే సోషల్ సైనికులు ఒత్తిడికి తలొగ్గి తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని పార్టీ పెద్దలు తొలుత చెప్పుకొచ్చారు. సొంత వారి విమర్శల నుంచి చంద్రబాబును రక్షించే ప్రయత్నం చేశారు. అయితే ఏడాది అయినా ఈ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సోషల్ మీడియా శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు అధికార చట్రంలో బంధీ మరోవైపు తాను పూర్తిగా మారిపోయినట్లు చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు.. మళ్లీ అధికారుల చట్రబంధంలోకి క్రమంగా ఇరుక్కుంటున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పార్టీ కార్యకర్తలకు చంద్రబాబుకు మధ్య యథావిధిగా గ్యాప్ వచ్చేస్తోందని అంటున్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కార్యకర్తలకన్నా అధికార యంత్రాంగానికి ఎక్కువ విలువనివ్వడం వల్ల రాజకీయంగా నష్టపోతున్నామని వ్యాఖ్యలు ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయని చెబుతున్నారు. గత 14 నెలలో సీఎం ఎక్కువగా అధికార కార్యక్రమాలకే ప్రాధాన్యమిస్తున్నారని, కార్యకర్తల సాధకబాధలు తెలుసుకోడానికి అసలు సమయం కేటాయించడం లేదని విమర్శలు ఎక్కువవుతున్నాయి. తాను పూర్తిస్థాయిలో పనిచేస్తున్నా, మంత్రులు, ఎమ్మెల్యేలు సరిగా పనిచేయడం లేదన్న చంద్రబాబు వ్యాఖ్యలపైనా నిరసన వ్యక్తమవుతోందని అంటున్నారు. చంద్రబాబు సీఎంగా వ్యవహరిస్తున్నారే కానీ, పార్టీ అధినేతగా తమ సమస్యలు తెలుసుకోవడం లేదని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతర్గత సంభాషణల్లో వాపోతున్నారని చెబుతున్నారు. వచ్చేఎన్నికల నాటికి పేదరికం అంతం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు నియోజకవర్గాల్లో తమ పరిస్థితిని అర్థం చేసుకోకుండా టార్గెట్లు పెట్టడంపైనా ఎమ్మెల్యేలు, మంత్రులు లబోదిబోమంటున్నారని అంటున్నారు. అందుబాటులో లేని అధినేత ఈ సారి పాలనలో తనలో పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిని చూస్తారని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విషయంపైనా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో ఓ సారి మంత్రి, ఎమ్మెల్యేలతో డిన్నర్ భేటీలు నిర్వహిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఒకరోజు మాత్రమే ఆ పనిచేశారని అంటున్నారు. నిత్యం బిజీ షెడ్యూలుతో సీఎం ఉండటం వల్ల పార్టీ పరమైన సమస్యలు, రాజకీయ నిర్ణయాల విషయంలో ఆయనను సంప్రదించడం కుదరడం లేదని అంటున్నారు. పార్టీ పరంగా మంత్రి లోకేశ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా అందుబాటులో ఉంటున్నా, చంద్రబాబు దృష్టికి తేకుండా ఏ నిర్ణయం తీసుకోలేని వాతావరణం ఉండటం కూడా నియోజకవర్గాల్లో ఇబ్బందులు సృష్టిస్తోందని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. దీంతో చంద్రబాబు ఎప్పటిలా వన్ వేలో ప్రయాణిస్తూ తమను వెనక్కి వదిలేస్తున్నారని టీడీపీ ప్రజాప్రతినిధులు లబోదిబోమంటున్నారు.

## పామాయిల్ మొక్కలు నాటిన మంత్రి శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :**జిల్లాలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల మాత్యులు శ దుద్దిల్ల శ్రీధర్ బాబు మెగా ఆయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి, ఏ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో 11 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటని మొదటగా మొక్క నాటి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల చాలా రకమైనటువంటి చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని, రైతులకి ఆర్థికంగా ఎదిగే అవకాశాలను చాలా వరకు కల్పిస్తుందని, నీటి వసతి కలిగిన ప్రతి రైతు ప్రత్యామ్నాయ పంటల వైపుగా ఈ ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలపడం జరిగింది. రైతులు ఈ ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా మిరప, పత్తి, మొక్కజొన్న మరియు ఇతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది గనుక రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ పంటని ప్రోత్సాహాలు కల్పిస్తూ రైతులకి వెన్నుదన్ను గా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్, ఉద్యాన శాఖ అధికారి మని, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# గ్రీన్ చానల్, అంబులెన్స్, కోసం సిగ్నలింగ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని దష్టిలో పెట్టుకుని... అంబులెన్సులు, అత్యవసర సేవలు, ప్రముఖుల వాహనాల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎం సీ కసరత్తు చేస్తోంది. ఆయా వాహనాలు సిగ్నల్‌కి సమీపింలోకి రాగానే.. ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్ పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులె న్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుంద ని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుం డా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు. హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబ రు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటు తో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది.ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు..జనాలు కూడామాకేంటి..మేం ముందు గా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలామంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడు తుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.నూతనంగా ప్రవేశపెట్టబోయే సిగ్నలింగ్ వ్యవస్థలో అంబులెన్స్‌లను, అత్యసవర సేవలందించే, ప్రముఖుల కాన్వాయ్ లు వచ్చే సమయంలో గ్రీన్ సిగ్నల్ దానంతట అది పడేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఇందుకోసం ఆయా వాహనం/ వాహనాల నంబర్లు, ఏ మార్గంలో వెళ్తాయన్నదానికి సంబంధించిన సమాచారాన్ని బయలుదేరడానికి ముందే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అందించాలి. అప్పుడు వారుఈ వివరాలను ఐసీసీసీకి పంపుతారు.

## బీసీల వైపే దేశం దృష్టి..

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** దేశవ్యాప్తంగా కోరుకున్నట్లుగానే మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం 2026 నుండి దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, కులగణన జరిగిన తర్వాత జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పిస్తామని బీసీలకు హామీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2026లో నిర్వహించబోయే కులగణనలో చేపట్టే విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఎన్నికల ముందు హామీనిచ్చినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి..రాష్ట్రంలో కులగణన చేపట్టి..బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లను కల్పించేందుకు బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి..ఆ బిల్లుకు ఆమోదం తెలిపి..గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపిస్తే..మూడు నెలల్లో ఆ బిల్లుపై నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తుందని మండిపడ్డారు. 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయవచ్చు. కానీ..జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు స్థానికంగా 42 శాతం రిజర్వేషన్లను పొందకూడదా..? అని మహేందర్ గౌడ్ బిజెపి నాయకులను నిలదీశారు. హిందుత్వం ముసుగులో వంటకాగుతూ..అగ్రవర్ణాలకు, బ్రాహ్మణులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. బీసీల్లో ఉత్పత్తి కులాలు..సేవా కులాలు ఉన్నాయని, దేశంలోని 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలు దేశ సంపదను సృష్టిస్తే..ఆ సంపదనంతా 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు దోచిపెడుతున్న ప్రభుత్వాల భరతం పడతామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. మా సోదరులు ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అది జరగాల్సిందే..చివరకు అగ్రవర్ణాలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు కానీ సామాజిక వర్గం ఏదైనా ఉందంటే అది బీసీ లేనని..మరిబీసీలు చేసిన పాపం ఏంటని..? ఆయన పాలకులను నిలదీశారు. బీసీలుగా పుట్టడమే మా శాపమా..? ఈ అగ్రవర్ణ పార్టీలు, పాలకులకు ఓట్లు వేయడమే మేము చేసుకున్న పాపమా..? ఇదెక్కడి న్యాయం..అందరికీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు..బీసీలకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేశంలో 60 శాతం జనాభా ఉన్నటువంటి బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినప్పుడే దేశం స్వర్ణ భారత్..అఖండ భారత్ గా విరాజిల్లుతుందన్నారు.

# బీసీలపై ఒక్కసారి ప్రేమ..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కుల రాజకీయాలు బాగా పెరిగిపోయాయి కాబట్టి ఓసీల్లో కూడా ఫలానా కులంవారి ఓట్లు ఎన్ని ఉన్నాయి, బీసీల్లో ఫలానా వర్గం వారి ఓట్లు ఎన్ని ఉన్నాయనే లెక్కలు బయటకు తీసిమరీ గెలుపు లెక్కలు వేసుకుంటారు నాయకులు. ఈ లెక్కలు ఎలాఉన్నా.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీసీలకు మెజార్టీ ఓట్లు ఉంటాయి. గంపగుత్తగా బీసీ ఓట్లు కొల్లగొడితే చాలు ఆ అభ్యర్థి విజయం గ్యారెంటీ. కానీ అది అసాధ్యం అని అందరికీ తెలుసు. అందుకే ఒక్కోసారి ఒక్కో రకంగా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. తెలంగాణలో బీసీ రాజకీయాలు.. తెలంగాణకు ఒక ఎస్సీని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి అప్పట్లో ఆ సామాజిక వర్గానికి మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కానీ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో అందరికీ తెలుసు. ఇక అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఆ పార్టీ చేసింది శూన్యం అనే చెప్పాలి. కాంగ్రెస్ విషయాని కొస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి అతి పెద్ద సాహసం చేసింది కాంగ్రెస్. అంతే కాదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడితో కథ సుఖాంతం కాలేదు. ఆ రిజర్వేషన్లకు కేంద్రం మోకాలడ్డింది. దీంతో మళ్లీ గొడవ మొదలైంది. బీసీలకోసం పాటుపడేది మేమంటే మేమంటూ అన్ని పార్టీలూ చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో బీసీలకు అన్యాయం చేస్తోంది మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు నేతలు. కాంగ్రెస్ పాత్ర ఏంటి..? బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలోఆమోదింపజేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ రిజర్వేషన్ పై రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే చట్టం చెల్లుబాటవుతుంది. కానీ రాష్ట్రపతి కేంద్రం అనుమ తితోనే ఆ పనిచేయాలి, అంటే ఇక్కడ కేంద్రానికి బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచడం ఇష్టం లేదని చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పోరుబాటకు సిద్ధమైంది. అవసరమైతే ఢిల్లీలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో తమ పార్టీ తరపున బీసీలకు 42శాతం సీట్లు కేటాయించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. అదే జరిగితే, బీసీల ఓట్లు కాంగ్రెస్ వైపు మరలుతాయనడంలో సందేహం లేదు. బీజేపీ ఏమంటోంది? బీసీ బిల్లుని అడ్డుకుంటున్నారన్న అపవాదు బీజేపీపై ఉంది. అయితే తెలివిగా ఆ పార్టీ తప్పించుకోవాలని చూస్తోం ది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ప్రకారం 42 శాతంలో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు కలిపే ఉన్నాయని, కేవలం బీసీలకు 32శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయని అంటున్నారు బీజేపీ నేతలు. అందుకే తాము ఆ బిల్లుని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేష్లు తీసేసి కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వెంటనే ఆ బిల్లుకి ఆమోద ముద్ర వేయిస్తామని అంటున్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం అంటున్న బీజేపీ, బీసీలపై ప్రేమ చూపిస్తున్నట్టుగా కలరింగ్ ఇస్తోంది. బీఆర్ఎస్ వాదన ఏంటి? బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో బీఆర్ఎస్ సందిగ్ధంలో ఉంది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీబిల్లు ఆమోదానికి అడ్డుపడుతోందని అంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో బీసీ రిజర్వేషన్ గురించి ఎందుకు ఆలోచించలేదనే ప్రశ్న వస్తే మాత్రం సమాధానం చెప్పడానికి బీఆర్ఎస్ నేతలు తడబ డుతున్నారు. బీసీ గర్జన అంటూ హడావిడి చేశారు కానీ, చివరకు చప్పబడ్డారు. కొత్తగా కవిత బీసీ రాగం అందుకోవడం కూడా పరోక్షం గా బీఆర్ఎస్ ని ఇరుకునపెడుతోంది. బీఆర్ఎస్ 9 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం ఊసే ఎత్తని కవిత, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ నాయకుల విగ్రహాలంటూ హడావిడి చేయడం హాస్యాస్పదంగా మారింది. ఇక బీసీ బిల్లు విషయంలో కవిత కాంగ్రెస్ ని సమర్థిస్తున్నా.. అది చట్టంగా మారకపోవడంలో ఆ పార్టీ ఉదాసీనత కూడా ఉందని అంటోంది. మూడు పార్టీల్లో ఎవరికి బీసీలపై ఎక్కువ ప్రేమ ఉంది, ఎవరిది కపట ప్రేమ అని చెప్పడం కాస్త కష్టమే. కానీ అన్ని పార్టీలకు బీసీలఓట్లు మాత్రం కావాలి, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాన్ని అనుభవించాలి అని ఉంటుంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ ముందడుగు వేయడం మిగతా పార్టీలకు ఇబ్బందిగా మారింది. బీసీ బిల్లు చట్టంగా మారితే కచ్చితంగాఅది కాంగ్రెస్ ఘనతే అవుతుంది. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్అన్నీ తానై చేసినా.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఇటు ఏపీలో పార్టీ పూర్తిగా శవాసనం నుంచి కదలనంటోం ది. బీసీ బిల్లు విషయంలో అయినా క్రెడిట్ తీసుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందో లేక వెనకబడుతుందో చూడాలి.

# వైజాగ్ లో పేకాట క్వీన్స్



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడుమహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలోచెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్‌రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదుతర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానం తో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెల కొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసు లు రంగంలోకి దిగారు.టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది.అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగిఅరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట.




# బ్యాంకుల పరిధిలోనే

## మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

**ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా**

గాంధీనగర్, : బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు– బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు–ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


## వానాకాలం ఆ సమస్యలు వేధిస్తున్నాయా..

# వేపతో చక్కటి పరిష్కారం..!



మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె, వేప ఆకులు, వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించ వచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలిత ంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినా లతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

# మఖానా.. మంచిదేనా?



'ఫూల్ మఖానా'ను చాలామంది హెల్దీ స్నాక్స్‌గా తీసుకుంటున్నారు. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లను పొందుతున్నారు. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఈ తామర విత్తనాలు.. కొందరికి మాత్రం హాని కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు.. 'మఖానా'కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. గర్భిణులు మఖానాను పరిమితంగానే తీసుకోవాలి. వీటిని ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. దాంతో అసౌకర్యం ఏర్పడుతుంది. కాబట్టి, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే.. మఖానాను తినాలి. కిడ్నీ సమస్యలతో బాధపడేవారికీ.. మఖానా మంచిది కాదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్య ఉన్నప్పుడు.. శరీరంలో పొటాషియం స్థాయులు పెరుగుతాయి. దీర్ఘకాలంలో గుండె సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, కిడ్నీరోగులు 'మఖానా' ముట్టకుంటేనే బెటర్! మఖానా తింటే కొందరిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. కొన్నిసార్లు గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను సృష్టిస్తుంది. అల్సర్, గుండెల్లో మంట, ఇతర జీర్ణ సమస్యలుంటే.. మఖానాను పక్కన పెట్టేయాలి. కొందరిలో 'మఖానా' అలెర్జీలకు దారితీస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద, ఇతర ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తాయి. మఖానా తిన్నప్పుడు ఏదైనా అలెర్జీ వచ్చినట్లయితే.. వీటికి దూరంగా ఉండాలి. తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. మఖానాలో కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు వీటికి దూరంగా ఉండటమే మంచిది. వైద్యుడి సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి.

# నేరేడు పండ్ల లాభాలు తెలిస్తే వదలరు..



పండ్లలో నేరేడు పండు ఒకటి. ఇందులో విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కావున వీటిని తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండింటి లోనూ దీన్ని ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. దీనిలో ఉండే జాముున్, జాము సీన్ వంటి రసాయనాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడం లో సహాయపడతాయి. అలాగే, ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమ స్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వైరస్, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. అలాగే, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీని తినొచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. కావున దీన్ని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా నేరేడు ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇది కాలేయా న్ని శుభ్రపరచి ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది.

# షుగర్ ఉన్నా.. ఈ నాలుగు ఫ్రూట్స్ తినొచ్చు!



సాధారణంగా పండ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి, అందులో చక్కెర ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. అయితే కొన్ని పండ్లను మధుమేహులు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతూనే, అవసరమైన పోషకాలను అందించే నాలుగు పండ్ల గురించి తెలుసుకుందాం.

ఆహారపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మధుమేహ రోగులు పండ్లకు దూరంగా ఉంటారు. పండ్లలో సహజ సిద్ధమైన చక్కెర ఉంటుందనే భయంతో వాటిని తినడానికి సందేహిస్తారు. కానీ కొన్ని పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. అటువంటి పండ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన రీతిలో పోషకాలను పొందవచ్చు.

దయాబెటిస్ ఉన్నవారికి మేలు చేసే పండ్లు

యాపిల్స్: వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన స్నాక్స్ తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

నారింజ: విటమిన్ సి కి గొప్ప వనరు అయిన నారింజలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి.

బెర్రీ పండ్లు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించడంలో కూడా దోహదపడతాయి.

కివి ఫ్రూట్స్: కివిలో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

అయితే, మధుమేహులు పండ్లను తీసుకునేటప్పుడు వాటి పరిమాణంపై శ్రద్ధ వహించాలి. ఏవైనా సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ ఆరోగ్య పరిస్థితికి తగిన సలహాలను అందిస్తారు.

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు.. తరచూ తింటే ఎన్నో లాభాలు..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధికంగా ప్రోటీన్లు..: రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

మలబద్ధకానికి చెక్..: ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు ఉన్నవారు ఈ గింజలను తింటే త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఇలా రాజ్మా గింజలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## కొబ్బరి నీళ్లు ఎన్ని తాగాలి?



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలని అందరికీ తెలిసిందే. ఎవరికైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా% కొబ్బరి నీళ్లు తాగమని సలహా ఇస్తుంటారు. రోగాలతో ఉన్నవాళ్లకే కాదు ఆరోగ్యంగా ఉన్నవాళ్లకూ ఇందులో ఉండే పోషకాలు అవసరమే. అయితే, అధికంగా పోషకాలు ఉండే కొబ్బరి నీళ్లను ఎన్ని తాగాలి? ఎన్నిసార్లు తాగాలో అవగాహన తక్కువే! పరిమితిని మించితే ఔషధం కూడా వికటిస్తుంది. ఎక్కువ మోతాదులో లవణాలు ఉండే కొబ్బరి నీళ్లను పరిమితంగా తాగడమే మేలని చెబుతున్నారు నిపుణులు. కొందరైతే.. కొబ్బరినీళ్లు లీటర్ బాటిల్ కొని గటగటా తాగేస్తుంటారు. ఇంకొందరు రెండుసార్లు విరామం ఇస్తూ లీటర్ పట్టిస్తారు.

అన్నేసి కొబ్బరినీళ్లు తాగితే.. కిడ్నీలు, ఇతర అవయవాలపై భారం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి 150-200 మిల్లీలీటర్లు తాగితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యవంతులు వారంలో మూడు నుంచి నాలుగుసార్లు కొబ్బరినీళ్లు తాగొచ్చు. అది కూడా ఉదయం, సాయంత్రాల్లో శారీరక శ్రమ చేసిన తర్వాత లేదా వ్యాయామం ముగించిన తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం మేలు! కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపీడనాన్ని నియంత్రణలో ఉంచుతుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్‌ను వేగంగా అందిస్తుంది. కాళ్ల తిమ్మిర్లు తగ్గిస్తుంది.

# మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?

## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!

బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడామనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..:టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థనుఆరోగ్యంగా ఉంచుతుంది.పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతోమలబద్ధకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

గుండె సంరక్షణకు..: టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది.

ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

డయాబెటిస్ ఉంటే..: టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది.టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# సోయరైతులకు కష్టాలు



**నిజామాబాద్,తెలంగాణ దిశ :** ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయన సంతోషం వారిని సమస్యలుకి నెట్టింది. ఓవైపు యూరియా కష్టాలు, మరోవైపు వానలతో పంటలు దెబ్బ తినడంతో రైతులు నష్టాలను చవి చూడాల్సి వస్తుంది.సోయా సాగుకు నడుం బిగించిన రైతులకు అధిక దిగుబడులు సాధించి లాభాలను అర్జించాలన్న ఆశ నిరాశగా మిగిలిపోతుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సోయా పంటలు నేలకొరిగి దర్శనమిస్తున్నాయి. సోయా పంటల పరిస్థితిని చూసి రైతులు లబోదిబోమంటున్నారు. కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో సోయా పంట సాగుకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తారు.జిల్లాలోని గాంధారి, తాడువాయి, లింగంపేట్, మధునూర్, బిచ్కుంద, జుక్కల్, మండలాల్లో నీ గ్రామాల్లో ఎక్కువగా రైతులు సోయా సాగు చేశారు. పంట ఎదుగుతున్న తరుణంలో భారీ వర్షాలు కురియడంతో సోయా పంట తీవ్రంగా దెబ్బతింటుంది. పంట ప్రగతి దశలోనే నిండా ముంచేతడంతో సోయా పరిస్థితి సోగయా లాగా తయారయింది.సోయా సాగు జరుగుతున్న సమయంలో వానాల వల్ల తమ పంట పూర్తిగా నష్టపోయామని, పంటపై పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్టపోయినట్లేనని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం అందించేందుకు కోరుతున్నారు.కురుస్తున్న వర్షాలకు జిల్లాలో వరి సాగు కూడా ఆశాజనకంగానే మారిందని, వానలతో వరి పంట తడిసి ముద్దవ్వడంతో ధాన్యం పొ ట్టపగిలి పంట సాగుకు నష్టం వాటిల్లి పరిస్థితి ఉంటుందని రైతులు దిగులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో అత్యధికంగా అన్ని మండలాల్లో వరి సాగు అధికంగా జరుగుతోంది. చిన్న సన్నకారు రైతులు నానా తంటాలు పడి పంట సాగుకు అడుగులు వేసినప్పుడు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయి.నియోజకవర్గం లో వరి సాగు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రైతు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల కొరత ఇబ్బంది పెట్టినప్పటికీ పంట సాగుకు సన్నద్ధమ వుతుంటే భారీ వర్షాలు రైతులను మరింత బాధపెడుతున్నాయని పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో కూడా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల మరిన్ని వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచిస్తుండడంతో పంట సాగు పరిస్థితి ఏ విధంగా ఉంటుందన్న ఆలోచన రైతులను కృంగదీస్తోంది.గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాను రెడ్ అలర్ట్ ప్రకటించడంతో కురుస్తున్న వర్షాలకు పంట భూములు నీటితో నిండిపోయాయి. మరో రెండు మూడు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే వరి పంట సాగు కూడా ప్రశ్నార్థకంగా మారి ప్రమాదం ఉ ంటుందని వ్యవసాయ అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు.

# గ్యాప్ తగ్గిందా...పెరిగిందా..?

**కరీంనగర్,తెలంగాణ దిశ :** ఒకప్పుడు రాజకీయాలలో విమర్శలు విధానపరంగా ఉండేవి. కాలం మారుతున్న కొద్ది విమర్శలు వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించాయి. ముఖ్యంగా తెలంగాణలో గడిచిన 10 సంవత్సరాలుగా రాజకీయాలు వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేసే విధంగా మారిపోయాయి. వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంలో నాయకులు పోటీపడ్డారు.

దానికి తోడు బజారు భాష ఉపయోగించడంతో మరింత చులకన అయిపోయారు. వాస్తవానికి ఇటువంటి పరిణామాలే రాజకీయాలపై మరింత దారుణమైన అభిప్రాయాన్ని ప్రజలకు కలిగేలా చేశాయి.తెలంగాణలో అధికారంలో

ఉన్నప్పుడు బండి సంజయ్ మీద భారత రాష్ట్ర సమితి ఎన్నో కేసులు పెట్టింది. భారత రాష్ట్ర సమితి నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేశారు. వ్యక్తిగతంగా కూడా టార్గెట్ చేశారు. అప్పట్లో బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.

ఆ విషయాన్ని కూడా మర్చిపోయి తెలంగాణ పోలీసులు ఆయనను అనేక సందర్భాల్లో అరెస్ట్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. బండి సంజయ్ మీద కేసీఆర్ నుంచి మొదలు పెడితే కేటీఆర్ వరకు అడ్డగోలుగా మాట్లాడారు.

కెసిఆర్ అయితే తల ఆరు వక్కలు అవుతుందంటూ హెచ్చరించారు. కేటీఆర్ తంబాకు నములుతాడని బండి సంజయ్ ని ఉద్దేశించి విమర్శించారు. అంతేకాదు సన్నాసిని పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్ ప్రజలు ఎన్నుకున్నారని దెప్పి పొడిచారు. ఇటీవల కామారెడ్డి, సిరిసిల్ల ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కేటీఆర్, బండి సంజయ్ పరస్పరం ఎదురుపడ్డారు. ఇద్దరు ఒకరికి ఒకరు పరస్పరం నమస్కారం పెట్టుకున్నారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు. దీంతో వీరిద్దరి మధ్య వైరం తగ్గిపోయిందని అనుకుంటే.. కేటీఆర్ బండి సంజయ్ పై పది కోట్లకు పరువు నష్టం దావా వేశారు.

ఫోన్ టాపింగ్ కేసులో తనను అనవసరంగా విమర్శిస్తున్నారని అందులో కేటీఆర్ పేర్కొన్నారు.కేటీఆర్ నుంచి లీగల్ నోటీసులు అందుకున్న తర్వాత బండి సంజయ్ స్పందించారు. తను లవంగాలు తింటే కూడా తంబాకు తింటున్నారు అన్నట్టుగా విమర్శించారని.. అడ్డగోలుగా మాట్లాడారని.. అసలు వ్యక్తిగత జీవితాన్ని కూడా టార్గెట్ చేసి విమర్శించారని.. అలాంటి వాటికి తాను ఎన్ని లీగల్ నోటీసులు పంపించాలని బండి సంజయ్ ప్రశ్నించారు.

ఇటువంటి లీగల్ నోటీసులకు తాను భయపడబోనని.. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనమీద ఎన్నో కేసులు పెట్టిందని.. ఆ కేసులకు తాను ఎన్నడూ భయపడలేదని

బండి సంజయ్ పేర్కొన్నారు. అంతేకాదు తాను రాజకీయాల్లోకి స్వతహాగా వచ్చానని.. స్వతహాగానే ఎదిగానని సంజయ్ వెల్లడించారు. కేటీఆర్ మాదిరిగా తండ్రి పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లోకి రాలేదని సంజయ్ క్లారిటీ ఇచ్చారు.

# అదిలాబాద్ లో ఫస్ట్ ఏఐ స్కూల్

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఆశ్చర్యపోయేలా.. అడవి శ్రీరాంపూర్‌లోని గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ దూసుకుపోతున్నారు. అడవి శ్రీరాంపూర్.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శ్రీరాంపూర్‌గా మారిపోయింది. తొలి ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేసిన రేవంత్ సర్కార్ అడవి శ్రీరాంపూర్ పేరులోనే కాదు.. ఊరు చుట్టూ కూడా అడవి లాంటి పరిసరాలే ఉ ంటాయ్. మంథని నియోజకవర్గంలో మారుమూల గ్రామం ఇది. ఇప్పుడు ఈ విలేజ్.. పట్టణాలను, నగరాలను మించిన టెక్నాలజీ రెవల్యూషన్‌కి కేరాఫ్‌గా మారింది. గ్రామీణ భారతంలో డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే.. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లోని ఈ ప్రభుత్వ హైస్కూల్‌లో తొలి ఏఐ ల్యాబ్‌ని.. పయోనీర్ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసింది. టీ-ఫైబర్ సహకారంతో ప్రభుత్వ స్కూళ్లలో ఏఐ పాఠాలు అడవి శ్రీరాంపూర్.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దత్తత తీసుకున్న గ్రామం. ఇప్పుడిది.. ఏఐ శ్రీరాంపూర్‌గా వార్తల్లో నిలిచింది. ఈ స్కూల్‌లోనే.. ప్రభుత్వ పాఠశాలల్లో.. ఏఐ టెక్నాలజీ రెవల్యూషన్‌కు ఇది తొలి మెట్టు. ఇండియాలోనే ఎక్కడా లేని విధంగా.. ఓ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ని ఏర్పాటు చేసింది టీఫైబర్ సంస్థ. దీనికోసం.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తో పాటు టీ-ఫైబర్ టీమ్ 12 రోజుల పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా పనిచేసింది. మొత్తానికి.. టీ-ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఈవో మాధవితో కలిసి.. జడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్‌తో పాటు ఇంటర్నెట్ విలేజ్ సర్వైలెన్స్‌ని ప్రారంభించారు మంత్రి శ్రీధర్‌బాబు. రాష్ట్రంలో మరిన్ని గ్రామాలకు అందనున్న ఇంటర్నెట్ సేవలు మారుమూల అటవీ గ్రామమైన అడవి శ్రీరాంపూర్‌ని.. ఇంటర్నెట్ విలేజ్‌గా మార్చామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ఈ గ్రామాన్ని.. ఏఐ విలేజ్‌గా మార్చేందుకు కోటి 20 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో.. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు.. ప్రభుత్వ పాఠశాలల్ని చూసి అసూయ పడేలా చేస్తామన్నారు శ్రీధర్ బాబు. రాష్ట్రంలో.. పైలట్ ప్రాజెక్ట్ కింద ఫైబట్ ఆప్టిక్‌తో ఇంటర్నెట్ విలేజ్‌గా మార్చేందుకు కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు. ఇందులో.. మంత్రి శ్రీధర్‌బాబు నియోజకవర్గంలోని అడవి శ్రీరాంపూర్‌తో పాటు మరో రెండు సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోనూ, మరొకటి ఆరోగ్యమంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గంలో ఉన్నాయి. అయితే.. తెలంగాణలో మొట్టమొదటి ఏఐ ల్యాబ్‌కు.. అడవి శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్ కేరాఫ్‌గా మారింది. ప్రభుత్వ



పాఠశాలల్లో.. గూగుల్ సేవల్ని వినియోగించుకునేందుకు గూగుల్ సంస్థతోనూ.. టీ-ఫైబర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో పాఠాలు చెప్పేందుకు.. ఏఐ టూల్స్‌ని కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా.. కోడింగ్ బుక్స్‌ని కూడా అందుబాటులో ఉంచారు. దీనికి సంబంధించి.. నిజానికి అడవి శ్రీరాంపూర్‌లో ఆరు నెలల నుంచి ఉచిత ఇంటర్నెట్ సేవలు అందుతున్నాయి. ఇంటర్నెట్ కనెక్టివిటీతో ఊళ్లోని టీవీలన్నీ.. స్మార్ట్ టీవీలుగా మారిపోయాయ్. వై-ఫై కనెక్టివిటీతో.. ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లోనే అన్నీ వీక్షిస్తున్నారు. అయితే.. నామమాత్రపు రుసుముతో గ్రామగ్రామాన ఫైబర్ కేబుల్‌తో ఇంటర్నెట్ అందుబాటులోకి తెచ్చి.. రాష్ట్రాన్ని డిజిటల్ తెలంగాణగా మార్చాలన్నాది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో.. తొలిదశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లో 2096 గ్రామపంచాయతీలకు టీ-ఫైబర్ ఆప్టిక్‌ని లింక్ చేశారు. ఇందుకోసం.. భారత్ నెట్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణకు 2500 కోట్లు అందించింది. అందులో భాగంగానే.. 20ఎంబీపీఎస్ స్పీడ్‌తో అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇంటర్నెట్ సేవలు అందుతున్నాయి. అడవి శ్రీరాంపూర్‌లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటయ్యాయి. నిఘా కోసం 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటన్నింటిని.. గ్రామపంచాయతీకి లింక్ చేయడంతో పాటు ముత్తారం పోలీస్ స్టేషన్‌కు, హైదరాబాద్‌లోని టీ-ఫైబర్ ఆఫీసుకు కూడా అనుసంధానం చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల.. ఈ గ్రామంలో క్రైమ్ రేట్ తగ్గేందుకు ఆస్కారముందనే చర్చ జరుగుతోంది. తెలంగాణలో ఇప్పటికే 94 మండలాల్లో.. టీ-ఫైబర్ సేవలు అందించేందుకు రంగం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టుతో.. అనేక ప్రభుత్వ సంస్థలను కనెక్ట్ చేసేందుకు నడుం బిగించారు. డిజిటల్ తెలంగాణ మిషన్‌లో.. అడవి శ్రీరాంపూర్ ఇప్పుడు ముందు వరుసలో నిలవడంతో.. గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పత్తి రైతుకు శరగోపం..



### దిగుమతి సుంకం ఎత్తివేసిన మోదీ ప్రభుత్వం
### మద్దతు ధరపైనా తప్పని ప్రభావం
### ఇప్పటికే తక్కువ ధరతో నష్టపోతున్న రైతాంగం

**అశ్వారావుపేట,తెలంగాణ దిశ :** పత్తి రైతుకు కేంద్ర ప్రభుత్వం శఠగోపం పెట్టింది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తి పంటపై ఉన్న సుంకాన్ని ఎత్తివేయడంతో దేశీయ రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని ప్రభావం మద్దతు ధరపైనా పడనుంది. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకే విక్రయించుకుంటున్న పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. పెరుగుతున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగానే పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుండడంతో అప్పులపాలవుతున్నారు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 5.92 లక్షల ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవుతుండగా.. అందులో 2.17 లక్షల ఎకరాల్లో ఒక్క పత్తి పంటనే రైతులు పండిస్తున్నారు.పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని ఎత్తివేసింది. దేశంలో పంట చేతికి అందే కీలక సమయానికి పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం సుంకాన్ని తగ్గించడంతో స్పిన్నింగ్ మిల్లులు విదేశాల నుంచి పంట దిగుమతితోపాటు నిల్వ చేసుకునే అవకాశం కల్పించింది. మొదట సుమారు 40 రోజులపాటు సెప్టెంబర్ 30 వరకు దిగుమతి సుంకం ఎత్తివేసిన కేంద్రం.. తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించింది. మిల్లర్ల ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి పంట దిగుమతులు చేసుకునేలా సుంకం భారాన్ని తగ్గించిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లో ధరపై కచ్చితంగా తీవ్ర ప్రభావం ఉంటుందని పత్తి రైతులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతులు, రైతు సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధరకే పత్తి పంటను కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లోనూ నాణ్యత సాకుగా మద్దతు ధరకు అటు, ఇటుగా రైతులు విక్రయించుకుంటున్నారు. పెట్టుబడి తెచ్చుకుని వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి మరింత దీనంగా ఉంటోంది. వడ్డీ వ్యాపారి చెప్పిన ధరకే పంటను విక్రయించుకోవాల్సిన దుస్థితి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ధర మరింత తగ్గిపోతుందేమోననే ఆవేదన రైతుల్లో కనిపిస్తోంది. సెప్టెంబర్ 30 వరకే సుంకం ఎత్తివేత అని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తర్వాత దానిని డిసెంబర్ 31 వరకు పొడిగించింది. దీంతో రైతు ప్రయోజనాలను విస్మరించిందనే ఆరోపణలు కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొంటోంది.పెరుగుతున్న సాగు..:భద్రాద్రి జిల్లాలో పెరుగుతున్న పత్తి సాగుకు అనుగుణంగానే పెట్టుబడులు కూడా రైతులకు ఆర్థిక భారంగా తయారవుతున్నాయి. ఒక్కో ఎకరం సాగు ఖర్చు సుమారు రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకూ అవుతోంది. సొంత భూమి ఉన్న రైతుల ఖర్చు రూ.30 వేలకు పైగానే ఉంటోంది. కౌలు రైతులు రూ.50 వేలకు పైగానే పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. దిగుబడి సగటున 6 క్వింటాళ్లు ఉంటే.. పొట్టి రకం రూ.46 వేలు, పొడుగు రకం రూ.48 వేల మధ్య ఆదాయం లభిస్తుంది. ఈ లెక్కన రైతుకు నష్టమే తప్ప లాభాలు కనిపించడం లేదు. శ్రమను కూడా నష్టపోవాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పంట కొనాల్సి ఉన్నా.. రైతు చేతికి పంట అందే సమయానికి ఏదో ఒక సమస్య వెంటాడుతోంది. తేమ శాతాన్ని సాకుగా చూపుతుండడంతో తక్కువ ధరకే రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. దిగుమతి సుంకం ఎత్తివేయడం వల్ల పత్తి రైతులు క్వింటాకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు నష్టపోవచ్చని రైతు సంఘం నాయకులు అంచనా వేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఏటా పత్తి సాగు పెరుగుతోంది. 2023-24 సీజన్‌లో మొత్తం పంటలు 5,47,954 ఎకరాల్లో సాగు అవగా.. ఇందులో పత్తి సాగు 2,02,262 ఎకరాలు ఉంది. అలాగే 2024-25 సీజన్‌లో 5,90,680 మొత్తం సాగు విస్తీర్ణంలో పత్తి సాగు 2,03,560 ఎకరాలు, 2025-26 సీజన్‌లో 5.92 లక్షల ఎకరాలకు పత్తి 2.17 లక్షల ఎకరాల్లో సాగవుతోంది.

# బ్లాక్ మెయిల్ కు కార్పొరేట్ సంస్థలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వైద్య, విద్య విషయాల్లో ప్రయివేటు సంస్థలు షాక్ ఇస్తున్నాయి. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం కింద నిధులను విడుదల చేయడం లేదని ప్రయివేటు కళాశాలలను బంద్ చేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. ఈరోజు కొన్ని కళాశాలలను బంద్ చేశాయి. దాదాపు పద్దెనిది వందల కోట్ల రూపాయలకు సంబంధించి టోకెన్లు ఇచ్చినప్పటికీ వాటికి సంబంధించిన నగదు చెల్లింపు జరగలేదని ప్రయివేటు కళాశాలల యాజమాన్యం చెబుతుంది. అవి చెల్లించేంత వరకూ కళాశాలలను బంద్ చేస్తామని ప్రభుత్వానికి ప్రయివేటు కళాశాలల యాజమాన్యం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వారితో చర్చలు జరిపేం దుకు సిద్ధమయింది.అయితే ప్రభుత్వం వాదన మరొకలా ఉంది. ప్రయివేటు కళాశాలలు సరైన అధ్యాపక సిబ్బంది లేకుండా కేవలం రికార్డుల్లోనే చూపుతూ, విద్యార్థుల సంఖ్య విషయంలో కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారని అనుమానిస్తుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రయివేటు కళాశాలల విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నివేదిక సమర్పించారు. అనేక ఇంజినీరింగ్ కళాశాలలో సరైన వసతులు లేకుండానే విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేయడానికి, ఫీజు రీఎంబర్స్ మెంట్ కింద దోచుకోవడానికి సిద్ధమ య్యాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందించకుండా ఈ పథకాన్ని దుర్వినియోగం చేసుకుంటూ నకిలీ సర్టిఫికెట్లు పెట్టి దోపిడీకి తెరతీశాయంటున్నారు. మొత్తం మీద ప్రయివేటు కళాశాలల యాజమాన్యం ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వ డంపై ప్రభుత్వం కూడా సీరియస్ అయింది... మరొకవైపు ప్రయివేటు వైద్య శాలలు కూడా ఇదేరకమైన బెదిరింపులకు దిగాయి. బకాయి చెల్లింపులు ఆలస్యం అవుతున్నందుకు నిరసనగా తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల సెప్టెంబర్ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. అధికారులతో పలు సార్లు చర్చలు జరిపినా, హామీలు ఇచ్చినా, చెల్లింపుల విడుదలలో ఆలస్యం కొనసాగుతూనే ఉందని స్పష్టం చేసింది. ప్రజలకు, లబ్ధిదారులకు కలిగే అసౌకర్యంపై చింతిస్తూ, తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరింది. అయితే ఆరోగ్య శ్రీ సేవల విషయంలో కూడా దొంగ బిల్లులు చేసుకుని నగదును తమ ఖాతాల్లో వేసుకుంటున్నాయన్న భావన సామాన్య ప్రజల్లో ఉంది. ఆరోగ్య శ్రీపేరుతో దొంగ బిల్లుల సృష్టించడమే కాకుండా, అవసరం లేకపోయినా ఆపరేషన్ లు, ఇన్ పేషెంట్ గా ఉంచడంతో పాటు వారికి నాణ్యమైన వైద్యం అందించకుండానే ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల బిల్లులను కాజేసేందుకు ప్రయివేటు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై కూడా సమగ్ర విచారణ జరపాలన్నడిమాండ్ ఉంది. ఈ ఏడాది తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ దఫా హెచ్చరిక. దీనికంటే ముందు పది రోజుల పాటు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసి, చెల్లింపులు చేస్తామన్న అధికారుల హామీ తరువాత సమ్మెను ఉపసంహరించుకుంది. మొత్తం మీద ప్రయివేటు విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రభుత్వంపై బ్లాక్ మెయిల్ కు దిగడం చర్చనీయాంశమైంది.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ప్రాజెక్ట్ ఆఫీస్ రాజశేఖర్




**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటు వంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేసన్తూ, నైపుణ్యం సాధిసన్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకా కుండాకంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిల బెట్టాలనికోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజ మని, వాటిని సమా నంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలనాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి.రాజేశం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులకు గ్రామాలకు కేటాయింపు

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలంలో గ్రామ పరిపాలన అధికారులకు పూర్తిస్థాయిలో గ్రామాలను తహసిల్దార్ ముస్త్యాల వాసంతి కేటాయించారు. గతంలో నలుగురిని గ్రామాలు కేటాయించగా ప్రస్తుతం ఆరుగురికి పూర్తిస్థాయిలో కేటాయించారు. ఇందులో ఎం. కృష్ణ ( రాజాపూర్) డి. రాజేందర్( కమాన్ పూర్ 1, 2,) డి .నాగరాజు( రొంపి కుంట) బి జ్యోతి( నాగారం లింగాల పెంచికలపేట). కే రవీందర్ (జూల పల్లి ములకలపల్లి. ) కె అశోక్ కు (పేరా పల్లి గొల్లపల్లి )గ్రామాలను కేటాయించారు గతంలో కేటాయించిన వాటిని మారుస్తూ ఆయా గ్రామాల గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతలు అప్పగించారు.

# సినిమా..

## బ్లాక్ అండ్ వైట్ లుక్స్‌లో సామ్ మెస్మరైజ్



సమంత రూత్ ప్రభు ప్రతి సారి తన స్టైల్‌తో సోషల్ మీడియాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు కూడా అదే రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. బ్లాక్ అండ్ వైట్ గౌన్‌లో కూల్ లుక్‌తో కనిపించిన సమంత, సింపుల్‌గా ఉన్నా స్టైలిష్‌గా నిలి చింది. మేకప్ మినిమల్‌గా, హెయిర్ లూజ్‌గా వదిలేసుకోవడం ఈ లుక్‌ను మరింత సహజంగా చూపించింది. సమంత కెరీర్ గురించి చెప్పాలంటే, 2010లో ఏ మాయ చేసావే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత దూకుడు, ఈగ, అత్తారింటికి దారేది, రంగస్థలం వంటి బ్లాక్‌బస్టర్‌లతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిం ది. తెలుగుతో పాటు తమిళంలోనూ అగ్రశ్రేణి నటిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా ది ఫ్యామిలీ మాన్ 2 వెబ్ సిరీస్‌లో చేసిన పాత్ర ఆమెకు కొత్త గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇటీవలి కాలంలో ఆరోగ్య సమస్యల కారణంగా సినిమాలకు కొంత విరామం తీసుకున్నా, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు యాక్టివ్‌గా ఉంటుంది. తన ప్రయాణం, వర్కౌట్ క్లిప్స్, వ్యక్తిగత ఆలో చనలను షేర్ చేస్తూ అభిమానులతో అనుబంధం కొనసాగిస్తోం ది. ఈ ఫోటోషూట్ కూడా ఆమె ఫ్యాషన్ సెన్స్, లైఫ్ స్టైల్‌పై ఉన్న క్లాస్‌ని మరోసారి చూపించింది. ఇక సమంత ప్రస్తుతం కొన్ని కీలక ప్రాజెక్ట్‌లలో నటిస్తోంది. శాకుంతలం తర్వాత ఆమె చేసిన ప్రయోగాలు మిశ్రమ స్పందన తెచ్చుకున్నా, రాబోయే చిత్రాలపై ఇంకా మంచి అంచనాలున్నాయి. బాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లపై కూడా ఆమె దృష్టి పెట్టింది. నటనతో పాటు బ్యూటీ, ఫిట్‌నెస్‌లలోనూ ఇన్స్పిరేషన్‌గా మారిన సమంత, అనేక మంది అభిమానులకి రోల్ మోడల్‌గా నిలుస్తోంది. మొత్తానికి, సమంత షేర్ చేసిన ఈ తాజా ఫోటోలు మరోసారి ఆమె లుక్‌ని హైలైట్ చేశాయి. ప్రస్తుతం ఆమె రక్త బ్రహ్మాండ అనే ప్రాజెక్టులో నటిస్తోంది.

## వెంకటేశ్‌కు గోల్డెన్ ఫేజ్ స్టార్ట్..



టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేశ్ మరోసారి తన సూపర్ ఫామ్‌ను చూపిస్తూ తన కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ప్రారంభించారు. మూవీ మొఘల్ డి.రామానాయుడు వారసుడిగా 'కలియుగ పాండవులు'తో వెండితెరకి ఎంట్రీ ఇచ్చిన వెంకీ, కొన్ని సంవత్సరాలుగా ఫ్యామిలీ ప్రేక్షకుల మన్ననలు పొందుతూ తనదైన స్థానం సంపాదించుకున్నారు. గత కొంత కాలంగా సరైన హిట్ లేక కాస్త నిరాశలో ఉన్న వెంకటేశ్, 2025 సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బంపర్‌హిట్ కొట్టి తిరిగి ట్రాక్‌లోకి వచ్చారు. అనిల్ రావిపూడి దర్శకత్వ ంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, తెలుగు సినిమా రికార్డుల్లో ఓ మైలురాయిగా నిలిచింది. ఈ సినిమాతో వెంకటేశ్ సీనియర్ హీరోల్లో ఈ స్థాయిలో కలెక్షన్లు రాబట్టిన తొలి నటుడిగా రికార్డ్ క్రియేట్ చేశారు. 'గుంటూరు కారం' సినిమాపై ఉన్న రూ.212 కోట్లు వసూళ్ల రికార్డును అధిగమించిన ఈ చిత్రం, 2025 సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. బ్లాక్‌బస్టర్ విజయంతో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన వెంకటేశ్, ఇప్పుడు వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో ఓ కీలక పాత్ర కోసం వెంకటేశ్ అంగీకరించారు. ఈ సినిమా షూటింగ్‌ను అక్టోబర్ 20నుంచి ప్రారంభించబోతున్నారు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూడా వెంకటేశ్ ఓ ప్రాజెక్ట్ చేయనున్నారు. గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేయగా, ఇప్పుడిదే కాంబినేషన్ మళ్లీ తెరపైకి రానుంది. అక్టోబర్ 6 నుంచి షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. అంతేకాదు, సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌కు కొనసాగింపుగా 'దృశ్యం 3' కూడా వెంకటేశ్ చేయనున్నారు. అదీ కాకుండా, నందమూరి బాలకృష్ణతో కలిసి ఓ మల్టీస్టారర్‌లో నటించడానికి కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పలువురు యువ దర్శకులు కూడా వెంకటేశ్‌కు కథలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం.

## నాకు ఏ కష్టం వచ్చినా ఫస్ట్ కాల్ అతనికే చేస్తా

మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీవల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఆమె మాటల్లో.. "మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం" అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. "సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారు" అని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## కొత్త ప్రయాణం మొదలు పెట్టిన సన్నీ లియోన్

వెండితెరపై తన గ్లామర్‌తో, ప్రత్యేక గీతాలతో ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి సన్నీ లియోన్ తన కెరీర్‌లో ఓ కొత్త అడుగు వేశారు. కేవలం నటిగానే కాకుండా ఇప్పుడు నిర్మాతగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఓవెబ్ సిరీస్‌కు ఆమె నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈవిషయాన్ని సన్నీ స్వయంగతన సోషల్‌మీ డియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ గురించి సన్నీ లియోన్ మాట్లాడుతూ, "ఇది నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సిరీస్.స్క్రిప్ట్ వినగానే ఎంతో స్ఫూర్తి పొంది, వెంటనే ఈప్రాజెక్ట్‌లో భాగంకావాలని నిర్ణయించుకున్నాను. ఇలాంటి ఒక మంచి కథతో నిర్మాతగా నా ప్రయాణం ప్రారంభించడం చాలా సం తోషంగా ఉంది" అనితన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన కెరీర్‌లో ఇది ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డా రు. ఈ వెబ్ సిరీస్‌ను కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నత ప్రమాణాలతో నిర్మించనున్నట్లు తెలుస్తోంది.

కథలోని భావోద్వేగాలను సహజంగా పండించేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. గ్లామర్ పాత్రలకు కేరాఫ్‌గా నిలిచిన సన్నీ లియోన్, ఇలాంటి ఒక స్ఫూర్తిదాయక కథతో నిర్మాతగా మారడంపై బాలీవుడ్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.



## మెమోరబుల్‌గా రాంచరణ్, జాన్వీకపూర్ సాంగ్





తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పెద్ది. రాంచరణ్‌లీడ్ రోల్‌లో నటిస్తున్నాడుయాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈచిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. బుచ్చిబాబు సినిమాఅంటే హీరోయిన్ పాత్రలు బలమైన భావోద్వేగాలు, ఎఫెక్టివ్‌గా ఉంటాయని తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీకపూర్ రాంచరణ్ ప్రియురాలిగా కనిపించనుంది. ఇప్పటివరకు ఒకే ఒక పాటషూట్ చేయగా.. త్వరలోనే రాంచరణ్,జాన్వీకపూర్‌పై వచ్చే మాంటేజ్ సాంగ్‌ను చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈపాట సినిమా కథను ముందుకు తీసుకెళ్లేలా సాగుతూ సరికొత్తగాఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి రాంచరణ్, జాన్వీకపూర్ అంద మైన రిలేషన్‌షిప్‌ను బుచ్చిబాబు సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌అంది స్తున్నాడు. పెద్ది మార్చి 27న 2026న థియేట ర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈచిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## 95 శాతం ఒరిజినల్.. చిరంజీవి సినిమాపై హైప్ పెంచేస్తున్న అనిల్ రావిపూడి



గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. సాధారణంగా సీనియర్ హీరోలను సిల్వర్ స్క్రీన్‌పై స్లిమ్‌గా చూపించేందుకు కొన్ని సందర్భాల్లో వీఎఫ్ఎక్స్ వాడుతుంటారని తెలిసిందే. ఈ సినిమాలో మాత్రం అలాంటిదేమి వినియోగించలేదు. మన శంకర ప్రసాద్‌గారు గ్లింప్స్‌లో మీరు చూస్తున్న చిరంజీవి విజువల్స్ 95 శాతం ఒరిజినల్‌వేనని.. చిరంజీవి సార్ ఇలా స్లిమ్, సూపర్ యాక్టివ్‌గా కనిపించేందుకు చాలా కష్టపడ్డారని చెప్పుకొచ్చాడు అనిల్ రావిపూడి. చిరంజీవిని సూట్ లాంటి క్లాసీ దుస్తుల్లో ఉండటమంటే తనకు చాలా ఇష్టమన్నాడు అనిల్ రావిపూడి. ఇది కేవలం శాంపిల్ మాత్రమే..

మీ అందరికీ ఇంకా స్టఫ్ రెడీ అవుతోంది. తాజా లుక్ విషయంలో క్రెడిట్ కేవలం చిరంజీ వికే ఇస్తానన్నాడు అనిల్ రావిపూడి. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హెూం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కి స్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్,బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తునాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండ గా.. విడుదల తేదీపై క్లారిటరావాల్సిఉంది. చిరంజీవి బింబిసార ఫేంమల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తోన్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో త్రిష ఫీమే లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు

బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.

కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. పలు భాషలకు చెందిన స్టార్లు అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215